ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా

# రైతులకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ ను అధికారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మార్క్ ఫైడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆమె రెవెన్యూ,భూగర్భ జల,మైనింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు పంచాయతీ కార్యదర్శుల ద్వారా మంజూరు చేసి ఆ నిర్మాణాలకు అవసరమగు ఇసుకకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అనుమతులు ఇప్పించాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం,వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. ఇసుకతోపాటు మొరం అక్రమ రవాణా నూ పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి మైన్స్ రవీందర్, డిపిఓ శ్రీనివాస్,నిర్మల్,బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి,కోమల్ రెడ్డిలు, తహసిల్దార్‌లు, భూగర్భ జల,మైనింగ్ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





---

# పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులు తమకు కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టలేదని హెచ్ ఎం మీద అదనపు కలెక్టర్ అగ్రం వ్యక్తం చేశారు మరల పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు మరియు హెచ్ ఎమ్ కి, కంప్లెక్స్ హెచ్ ఎమ్ కి షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగినది. అనంతరం గోలేటి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

# తిర్యాణి మండల అడవి శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని మంగీ గ్రామ పంచాయతీ పరిధిలో గిన్నెదరి అటవీ క్షేత్ర పరిధిలో విధులు నిర్వహిస్తున్న అడవి శాఖ అధికారుల సామాజిక సేవలో భాగంగా మంగి గ్రామపంచాయతీలోని పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తిర్యాని గిన్నెదరి అడవి శాఖ అధికారులు మాట్లాడుతూ అడవుల సంరక్షణకు ప్రతి ఒకరు బాధ్యతగా కృషి చేయాలి అని కోరారు. రాబోయే వేసవి దృష్ట్యా రైతులు పంట పొల్లలోని వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టినప్పుడు అటవీ ప్రాతం లోకి వెళ్లకుండా జాగ్రతలు పాటించాలిని తెలిపారు. అదేవిందంగా తేనె, ఇప్పపువ్వు, తునికి ఆకు సేకరణ సందర్భంలో అటవీ ప్రాంతం లో ఉండే ఎండు ఆకులకు నిప్పు పెట్టవద్దు అన్నారు. ఈ సమయంలో నిప్పు అటవీ ప్రాంతం అంతా విస్తరిస్తే నష్టం వాటిలే ప్రమాదం ఉంటుంది అని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా అటవీ సంపద తరలిస్తే కఠినంగా చర్యలు ఉంటాయి అని వివరించారు.. ఈ అహగాహన సదస్సులో ఆదివాసీ జిల్లా అధ్యక్షులు మోతిరం, తుడుం దెబ్బనాయకులు గణపతి, తాను సార్మేడి అటవీశాఖ అధికారులు షావాజ్ ఉప అటవీ క్షేత్ర అధికారి రవీంధర్ ఎఫ్ఎస్ఓ, వేణిగోపాల్ రెడ్డి ఎఫ్ఎస్ఓ, లక్ష్మణ్ ఎఫ్ఎస్ఓ, సురేష్ ఎఫ్ఎస్ఓ రవి, మధుకర్, సురేష్, కృష్ణ చైతన్య, వంశీ క్షేత్రస్థాయి అధికారులు గ్రామ పటేల్‌లో మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




---

ప్రభుత్వ సేవలపై

# విద్యార్థులకు అవగాహన

**మందమర్రి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి, విశ్వాసం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యార్థులు సందర్శించి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో భూమి పట్టా, కులం, ఆదాయం, గ్యాప్, ఫ్యామిలీ పలు సర్టిఫికేట్ లు జారీ చేసే విధానాన్ని మండల తహసిల్దార్ సతీష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామాల మధ్య రోడ్లు, పంచాయితీ బడ్జెట్ ఆమోదం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, ప్రజల సహకారంతో గ్రామా పంచాయితీలలో అభివృద్ధి కార్యక్రమాలపై అందుకు కార్యాలయ సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై విద్యార్థులకు ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి అభ్యున్నతి సాధించేందుకు క్రమశిక్షణతో పాటు, చట్టాల అధ్యయనం ద్వారా ప్రతి విషయంపై అవగాహన కలిగివుండాలని విద్యార్థులకు విశ్వాసం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వి శ్రీనివాస చారి, జె ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్,జి రవి ఎంపిపిఎస్ ఫిల్టర్ బెడ్ పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



---

అమిత్ షాను

# మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీ పీఎం పార్టీ, అనుబంధ సంఘాలు నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ సందర్భంగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రెటరీ సంకె రవి,టౌన్ సెక్రెటరీ అబ్బోజు రమణలు మాట్లాడారు. బాధ్యత గల పదవిలో ఉన్న హోం మంత్రి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆర్ఎస్ఎస్ అజెండాను మోదీ ప్రభుత్వం అమలు పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ చల్లూరు దేవదాస్, జిల్లా, దాగం శ్రీకాంత్, దోర్కే మోహన్, అరవింద్, పవన్ కళ్యాణ్, నవీన్, ప్రదీప్, నిఖిల్, మంజునాథ్, జస్వంత్ లు పాల్గొన్నారు.



## అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమానికి చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**రెబ్బెన, 21 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమం, ఆరోగ్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామపంచాయతీ పరిధిలోని 5వ నంబర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సక్షం అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పెయింటింగ్ పనులు వచ్చే వారంలోగా పూర్తి స్థాయిలో చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ శిశు అభివృద్ధి అధికారి, రెబ్బెన మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అథ్లెటిక్ కోచ్ సూర్యనారాయణ దేశానికే స్ఫూర్తి

### -ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ మెంబర్ డా ఉదారి.చంద్రమోహన్ గౌడ్

**మంచిర్యాల టౌన్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాలలో క్రీడల్లో అథ్లెటిక్ కోచ్ వల్లభాపురపు సూర్యనారాయణ వర్ధంతి కార్యక్రమం సమిష్టి వెల్ఫేర్ సోసైటీ,టాలెంట్ నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమనిర్వాహకులు సునార్కర్.రాంబాబు నేతకాని, మోహన్ కృష్ణ ,ముడారపు శేఖర్‌లు సూర్యనారాయణ,



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ మెంబర్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశానికే వల్లభాపురపు సూర్యనారాయణ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒలంపిక్ క్రీడల్లో పాల్గొని భారతదేశానికి ఎన్నో పతకాలు తేవడంలో విశేషంగా కృషి చేశారన్నారు. ప్రతిభ ఉన్న పేద క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించే వారని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా పేదవారికి బ్లాంకెట్లు పంపిణీ చేశారు.

## చట్టం ముందు అందరూ సమానులే

### - ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్ కుమార్

**కడెం,డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు చట్టాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జితిన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు, విద్యార్థులు బాల్యం దశనుండే ఓ గోల్ ఏర్పాటు చేసుకొని ఆ గోల్ సాధించే వరకు కష్టపడి చదివి సాధించాలన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు దూరంగ ఉండలన్నారు. క్షణిక ఆవేశంలో ఎలాంటి తప్పులకు పల్పడవద్దాన్నారు. ఎక్కడ తప్పు జరిగిన పోలీసు స్టేషన్‌ను లేదా కోర్టును ఆశ్రయించాలని సూచించారు. చట్టం అందరికీ సమానమేనని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ సైధారావ్, కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, న్యాయవాదులు వెంకట్ మహేంద్ర,బాశెట్టి శివ,ఎఫ్ఆర్ఓలు గీతరాణి,అనిత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓలు సిద్ధార్థ, ప్రకాష్, పోలీసులు, అటవీ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నెన్నల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

### - రిసెప్షన్ రికార్డ్స్, స్టేషన్ పరిసరాలు పరిశీలన

**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నాల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన బెల్లంపల్లి ఏసిపి ఎ.రవికుమార్. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్‌తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఏసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, సానుభూతి పరుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు,రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్స్ వివరాలు ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల సంబందించి



ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు,ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి, అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని, ప్రతి గ్రామం సందర్శించాలి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ ప్రసాద్ మరియు సిబ్బంది ఉన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో సిపిఆర్ పై శిక్షణ

**జన్నారం, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం సిపిఆర్ పై



విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ కుమార్ శిక్షణ ఇచ్చారు. గుండె ఆగిపోయినప్పుడు సిపిఆర్‌ను ఎలా చేయాలి, జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులకు ఆదివారం నుంచి జన్నారంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ కుమార్ తెలిపారు.

## మండలంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**బోథ్, డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ గణిత దినోత్సవం డిసెంబరు 22న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన



కృషి గురుంచి ఉపాధ్యాయులు పిల్లలకు తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ చిన్న తరగతులలోనే తనకన్నా పెద్ద తరగతుల వారికి లెక్కలు చెప్పేవాడు,అతను ఎంతో పేదరికాన్ని ఎదుర్కొని ఎన్నో గణిత సూత్రాలను,గణితం మీద పరిశోధనలు చేశాడు. విద్యార్థులు ఉపాధ్యాయులు, పోషకుల సహాకారంతో తయారు చేసినటువంటి వివిధ గణిత మోడల్స్ ను విద్యార్థులు ప్రదర్శించారు.



## ఆర్కే 8 డిస్పెన్సరీ లో రక్తదానం

**శ్రీరాంపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కే 8 డిస్పెన్సరీలో వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ



తీసుకుంటున్న 45 మంది ఉద్యోగులు, శనివారం డివై సీఎంవో రమేష్ బాబు ఆధ్వర్యంలో రక్తదానం చేసినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన వెంటనే ఒక మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులందరూ, అభినందనీయులని, అలాగే ఉద్యోగులందరూ వారి యొక్క ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ, వీలైనప్పుడు రక్తదానం చేస్తూ ఉండాలని అన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న శిక్షకులు రాజ్ కుమార్ అందరికీ ఆదర్శమని, వారు అనేకసార్లు రక్తదానం చేసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**బెల్లంపల్లి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

137వ జాతీయ గణిత దినోత్సవం శనివారం బెల్లంపల్లి పట్టణంలోని సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం 2012 సంవత్సరంలో శ్రీనివాస రామానుజన్ 125 జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి గణితం పట్ల అభిరుచి ఏర్పాటు చేసుకుంటే ఏకాగ్రత, సమయపాలన, క్రమశిక్షణ వంటి లక్షణాలు అలవాటుపడతాయన్నారు. అంతకుముదు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు గణిత ప్రదర్శనలు,నృత్యాలు ,పాటలు ,స్కిట్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు జి.ప్రియాంక, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలనీ ప్లే కార్డ్స్ తో నిరసన

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



రామకృష్ణపూర్ లోని సివిల్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ప్లే కార్డ్స్ తో సింగరేణి కాలరీస్ కంపెనీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందింది. కనుక ఈనెల 19, 20, 21, వ. తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే రామకృష్ణాపూర్ లోని సివిల్ కార్యాలయం వద్ద ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది. 30శాతం పిఆర్సి రాష్ట్ర ప్రభుత్వ విభాగాల లో కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేసింది కానీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 30శాతం పిఆర్సి అమలు చెయ్యలేదు. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం గడిచిపోతున్నప్పటికీ సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచడంలో వైఫల్యం చెందింది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను అమలు చేయడంలో జాతీయ కార్మిక సంఘాలు వైఫల్యం చెందాయి. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించినట్టు సింగరేణిలో వేతనాలు చెల్లించడం లేదు. సింగరేణిలో జే.బీ.సీ.సీ.ఐ. ఒప్పందాలు అమలు కావడం లేదు. ఇలాంటి తరుణంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడు రోజులపాటు ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాలను చేపట్టలని. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు- ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఈరోజు రామకృష్ణపూర్ సివిల్ ఆఫీసులో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అయినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శంకర్, నిరంజన్, అప్పారావు, రామస్వామి, కృష్ణమూర్తి, మొగిలి, హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రాజన్న, అనిల్, నరేష్, మంద శంకర్, జక్కుల శీను, దుగ్యాల మహేష్, సంతోష్, కుమార్, మెరుగు నరసమ్మ, బచ్చల రాణి, దుగ్గలక్ష్మి లక్ష్మి, పాల్గొన్నారు.

### పాకుపట్లలో ఉచిత పశు గర్భ కోశ చికిత్స శిభిరం

**సోన్ డిసెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**




పాకుపట్ల లో డాక్టర్ బలిక్ హైమద్ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భ కోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య నిర్మల్ జిల్లా అధికారి డా బలిక్ హైమద్ మాట్లాడుతూ దేశవాలి పశువులు ఏదకు వచ్చినపుడు గోపాలమిత్ర తెలియజేయాలి వారు వీర్య నాలికలు వేకీయం జరుగుతుంది. వీటివల్ల పుట్టిన దూడలు అధిక పాలు ఉత్పత్తి పెరగడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ ఓంప్రకాష్, సిబ్బంది జేఈవో మురళి, సూపర్ వైజర్ గోపాల్,గోపాలమిత్రలు భోజన్న, సురేష్ గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ మార గంగారెడ్డి, జక్కా నర్సయ్య, గద్దల ముత్యం పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**మందమర్రి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫాదర్ జెవిఆర్ రెక్స్ ఎస్ జె తొలుత రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ గణిత శాస్త్ర చరిత్రలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనుడు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ అని కీర్తించారు. తనకంటూ విశిష్టమైన స్థానాన్ని సాధించుకుని, కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి 'బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ బై రీసెర్చ్' అవార్డును అందుకున్న గొప్ప మేధావి శ్రీనివాస




రామానుజన్ జయంతి గౌరవార్థం కార్మెల్ పాఠశాలలో 300 మంది విద్యార్థులచే గణిత దినోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. గణిత శాస్త్రం మానవ నిత్య జీవితంలో సామాజిక అభివృద్ధిలో ప్రాముఖ్యత కలదని, గణితం లేకుండా మానవ ప్రగతిని, అభివృద్ధిని ఊహించలేమని, అన్ని రంగాలను శాసించే సత్తా గణిత శాస్త్రానికి మాత్రమే ఉందని అన్నారు. గణిత శాస్త్రం నేర్చుకోవడానికి విద్యార్థులు ఇష్టంగా కష్టపడాలని, విద్యార్థులు రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పలు గణితానికి సంబంధించిన వివిధ నమూనాలను ప్రదర్శించి వివరించిన తీరు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పొచ్చేరా గ్రామం వద్ద గంజాయి పట్టివేత

**బోథ్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ మండలం లోని పొచ్చేరా గ్రామం బస్ స్టాప్ వద్ద గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్టు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. సి ఐ మాట్లాడుతూ బోథ్ నుండి పొచ్చేర వాటర్ ఫాల్ వరకు




పోలీసులు యధావిధిగా పెట్రోలింగ్ చేస్తుండగా పొచ్చేర బస్టాండ్ వద్ద నేరడిగొండ మండలం లోని రాజులతండా గ్రామానికి చెందిన బస్సి చందర్ సింగ్ పోలీసులను చూసి పారిపోతుండడంతో వ్యక్తి పై అనుమాన పడ్డ పోలీసులు వెంబడించి వ్యక్తిని పట్టుకుని విచారించగా నిందితుడు తన పొలంలో గత సంవత్సరం కాలంగా కొంత గంజాయి పండించి దానిని బోథ్, ఇచ్చోడ మార్కెట్లలో అమ్మడానికి తీసుకువెళ్తున్న క్రమంలో పొచ్చేర బస్టాండ్ వద్ద నిందితున్ని పట్టుకున్నట్టు తెలిపారు. నిందితుని వద్ద ఉన్న 480 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు దీని విలువ సుమారు 12 వేల రూపాయ ఉంటుందని తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేశారు.

## సింగరేణి డే ఉత్సవాల సందర్భంగా నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

**-కరపత్రాలను విడుదల చేసిన సివిక్ కాంట్రాక్ట్ కార్మికులు**



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి డివిజన్ పరిధిలోని రామకృష్ణాపూర్ ఏరియాలో కాంట్రాక్టు కార్మికుల పై సింగరేణి యాజమాన్యం చూపిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సింగరేణి డే రోజున నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను ఏ జోన్ సివిక్ కార్మికులు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధం రవి డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా ఈనెల 23 వ తారీఖున జరిగే సింగరేణి డే ఉత్సవాల సందర్భంగా సింగరేణి సిఎండి కాంట్రాక్టు కార్మికుల అగ్రిమెంట్ అంశాలపై, వేతనాల పెరుగుదలపై శుభవార్త చెప్పాలని, లేనిపక్షంలో సింగరేణి డే రోజు కాంట్రాక్టు కార్మికులంతా నల్లారిబ్బన్నలతో, జెండాలతో నిరసన తెలియజేస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు మందమర్రి డివిజన్ కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కేస్ డివిజన్ ఉపాధ్యక్షురాలు ఎం.శారద నాయకులు కోడి స్వరూప, పెసర స్వరూప, వెంకటేశ్వర్లు, విజయ లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని వినతి

**నిర్మల్ డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి శనివారం జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 29 నిర్వహించే ఫిమేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోటీ పరీక్షను రద్దు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ ఎలాంటి చర్చలు జరపకుండానే పరీక్షలు నిర్వహిస్తుందని ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని విన్నవించారు. స్పందించిన శ్రీహరిరావు రెండవ ఏఎన్ఎంల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

### బీసీ హాస్టల్ వెళ్లే దారిలో ముళ్ళ కంపలను తొలగించాలి

**జన్నారం, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోగల బీసీ హాస్టల్ కు వెళ్లే దారిలో మొలచిన ముళ్ళ పొదలను, ఇతర చెట్లను తొలగించి దానిని శుభ్రం చేయించాలని కోరుతూ శనివారం పొనకల్ కు చెందిన పలువురు నాయకులు గ్రామ కార్యదర్శి రేగొండ రాహుల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. చాలా నెలలుగా హాస్టల్ కు వెళ్లే దారి సరిగా లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుకుంటూ హాస్టల్ కి వెళు న్నారని, ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి దానికి ఇరువైపులా శుభ్రం చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఆడేపు లక్ష్మి నారాయణ, కూడల శ్రీధర్ రావు, కుంట మహేష్, పురుషోత్తం, గుడ్ల రాజన్న, సత్య గౌడ్, వినోద్, మురళి, తదితరులు ఉన్నారు.

## బెల్లంపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**- ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని షంషేర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వైద్యులకు వైద్య సిబ్బందికి తగు సూచనలను ఆదేశాలను జారీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో శుభ్రత లేనందువలన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు



రోజుల్లో కల్లా అన్ని గదులను శుభ్రంగా చేయాలని, ఉపయోగపడని వస్తువులను తీసివేయాలని ఆదేశించినారు. వైద్యాధికారి గదిలో టీకాలు నిల్వచేసే గదిలో ఐఎల్ఆర్ డి ఫ్రీజర్ ఐస్ ఫ్యాన్స్ ఫ్యాషన్ క్యారియర్లు సరిగా ఉంచుకోవాలని క్రమ పద్ధతిలో గదిలో అమర్చాలని అదేవిధంగా ఫ్రిజ్ ను రిపేరు చేయించుకోవాలని ఆదేశించారు. అన్ని గదులలో ఉపయోగపడే వస్తువులు ఉన్నందున రూములన్నింటినీ మూడు రోజులలో శుభ్రం చేసి పెట్టాలని వైద్యాధికారికి ఫార్మసిస్టు స్టాఫ్ నర్స్ కు అకౌంటెంట్ కు అందులో పని చేసే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో సమీక్ష చేయడం జరుగుతుందని అన్ని జాతీయ కార్యక్రమాలు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప వైద్యాధికారి బెల్లంపల్లితో మరియు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని ఆరోగ్య కేంద్రం చుట్టూ శుభ్రత చేసుకోవాలని, ఎలాంటి సమస్య లేకుండా అందంగా ఉంచాలని, రోగులకు ఆసుపత్రికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత వైద్యాధికారి, స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, వైద్య సిబ్బంది, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, వెంకటసాయి పాల్గొన్నారు.

## ఖానాపూర్ కోర్టు ఏజిపి అలిఫ్‌అలిని సన్మానించిన నాయకులు

**ఖానాపూర్, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గా ఖానాపూర్ పట్టణంలోని లోని కరీంకాలనీకి చెందిన యువ న్యాయవాది ఆసిఫ్ అలీ శుక్రవారం రోజున నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ న్యాయ వ్యవహారాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనపై నమ్మకంతో ఏజీపీ



బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఆసిఫ్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసిఫ్ అలీ ఏజీపీగా నియమితులయ్యారు అనే విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ ఎంఐఎం పార్టీ నాయకులు ఆసిఫ్ నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి , ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అసిఫ్ అలీ ఏజీపీగా నియామకంపై మైనారిటీ నాయకులు షబ్బీర్ పాషా, సలీం ఖాన్, ఖాజా తో పాటు ఎంఐఎం పార్టీ నాయకులు అఖిల్, అప్సర్ ఖాన్, షారుఖ్, రహీల్ , తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**జన్నారం, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండల కేంద్రంలో గల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని బాదంపల్లి సమీపంలో గల గోదావరికి గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకెళ్లి వేద పండితులు కాకేరి రాజ నరేంద్ర శర్మ, రుకేష్ శర్మ, సంజయ్ త్రిపాఠిలా వేదమంత్రాలచే పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం, స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను గోదావరిలో జలాభిషేకం చేశారు. ఆ విగ్రహాలను జన్నారంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి అయ్యప్ప ఆలయం వరకు పేట తుళ్ళి ఆడుకుంటూ నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శీల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి, కోశాధికారి రమేష్ గౌడ్, అలాగే కన్నె కత్తి గంట గురుస్వాములు పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారుల గానలహరికి రండి

**జన్నారం, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో జనవరి 10న జరగనున్న నిరుద్యోగుల గాన లహరి కార్యక్రమానికి తరలి రావాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం నిర్వాహకులు కొండుకూరి రాజు, లింగంపల్లి రాజలింగం లు కోరారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం శ్రమించిన తమను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మహంకాళి శారద, అవునూరి సత్తయ్య, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**జన్నారం, డిసెంబరు 21, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలంలో శనివారం గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణితశాస్త్రంలో ఆయన చూపిన శ్రద్ధ, ఆయనకు గణితం పట్ల ఉన్న ఆసక్తిని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. జన్నారం మండలం కలమడుగులో వివేకానంద పాఠశాల విద్యార్థులు రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**జైనూర్, డిసెంబర్ 21 మేజర్ సూర్య న్యూస్:**

జాతీయ గణిత దినోత్సవాన్ని జైనూర్ మండలంలోని కేరళ గ్రామర్ స్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవము, భారత గణిత వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాథ్ రావు, అతిథులుగా మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆత్రం శంకర్ కొలం, దత్తు, లు పాల్గొన్నారు. గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేశారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టు లు చాల ఆకట్టుకోగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేరళ గ్రామర్ పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ప్రిన్సిపాల్ అఖిల్, పాఠశాల డైరెక్టర్ రిజ్వాన కౌసర్, ఉపాధ్యాయులు జాదవ్ ఇందాల్, రూపా, సంగీత, భానుప్రియ, సమ్మయ్య,సుఖదేవి, తారా, ఉమ్మే కుల్సుం, రాజు, సంతోష్ తదితరులున్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

**కాసిపేట, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



కాసిపేట మండలం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చినట్లు ప్రిన్సి పాల్ అబ్దుల్ ఖలీల్ తెలి పారు. డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం పాఠశాలలో గణిత రంగోళీ, గణిత శాస్త్ర మేళా, చిత్రలేఖనం,ఉపాన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన గణిత నమూనాలు మరియు రంగోళీ అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర స్వామి హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి ప్రిన్సిపాల్, విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను వివరించారు. రామానుజన్ కృషితో ఎన్నో రకాల కార్యకలాపాలకు గణిత శాస్త్రం మూలమైందన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరని, అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడన్నారు. రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు బాగా చదివి మేధావులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, గణిత శాస్త్ర అధ్యాపకులు సంయుక్త, భాగ్యశ్రీ, రవిందర్, ఉపాధ్యాయులు నాగమల్లయ్య, ప్రవీణ్, శ్రీవర్ధన్, సుష్మా మాధురి, చైతన్య స్రవంతి, అనిత, మల్లేష్ , మహేశ్వరి, రేణుక, పద్మజ, అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానమే లక్ష్యం

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



సిఎం కప్ -2024 పోటీలు జిల్లా స్థాయిలో ముగిసినందున ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానంలో నిలువాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సిఎం కప్2024 పోటీలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో చేపట్టిన జిల్లా స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్పర్సన్ కొట్నాక తిరుపతి, జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన



సి.ఎం. కప్ -2024 పోటీలలో జిల్లాలో గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలను దాటి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. సి.ఎం. కప్-2024లో భాగంగా ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ స్థాయి, 10 నుండి 12వ తేదీ వరకు మండల, మున్సిపల్ స్థాయి, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ క్రీడా అంశాలకు సంబంధించి కార్యచరణ ప్రకారం పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, వెనుకబడిన తరగతులు, గిరిజన, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాలు, ఎం.జె.పి., మోడల్, కస్తూరిభా గాంధీ విద్యాలయాలలోని ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో పోటీల విజయవంతం చేయడంలో జిల్లా అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో శిక్షకులతో కలిపి దాదాపు 450 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనేలా ప్రోత్సహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు ఒలంపిక్స్లో పాల్గొనేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉ ండడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు



సాగాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ధృవపత్రాలు అందజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జూమ్ వీడియో కాల్ ద్వారా క్రీడాకారులు, శిక్షకులు, ప్రజలతో మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగ అభివృద్ధికి అధికార యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని, ఇందులో భాగంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్చడం, ఇతర క్రీడాభివృద్ధి చర్యలకు ఎం.పి. నిధుల నుండి సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వం గ్రామ స్థాయి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సి.ఎం. కప్-2024 పోటీలు నిర్వహిస్తుందని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ సంఘం కార్యదర్శి రఘునాథరెడ్డి, కోశాధికారి కనపర్తి రమేష్, సంబంధిత అధికారులు, శిక్షకులు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు వెళ్ళిన పాప శవమై వచ్చింది

**బెజ్జూర్,డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**



బెజ్జూర్ మండలంలోని అందుగుల గూడలో విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన తొర్రెం వెంకటలక్ష్మి (19) అనే యువతి శుక్రవారం రాత్రి జన్కాపూర్ బీసీ హాస్టల్ లో మృతి చెందగా ఆమె శవాన్ని శుక్రవారం రాత్రి ఇంటికి తీసుకు వచ్చారు.దీంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.డీఎడ్ పరీక్షల నిమిత్తం వెళ్లిన తమ పాప శవమై వస్తుందని అనుకోలేదని,ఉద్యోగం సాధిస్తుందని అనుకున్న పాప శవమై వచ్చిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇంటికి తీసుకువచ్చిన తర్వాత శనివారం ఉదయం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలు వారి ఇంటికి చేరారు.శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.వీరికి మద్దతుగా బిఆర్ఎస్ నేతలు కుటుంబానికి న్యాయం చేసేదాకా శవాన్ని ఇక్కడి నుండి తీసుకు వెళ్ళేది లేదని ఆందోళన చేశారు.కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ నేతల ఆందోళన విరమించకపోవడంతో సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా బాధిత కుటుంబం వద్దకు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.దీంతో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం,10లక్షల పరిహారం మరియు ఉండడానికి ఇల్లు ఇవ్వాలని కోరుతూ కుటుంబ సభ్యులు సబ్ కలెక్టర్కు వినతి పత్రాన్ని అందించారు.అయితే ఉదయం నుండి ఆందోళనలు అధికం కావడంతో ముందస్తుగా పోలీసులు వారి ఇంటి వద్ద మోహరించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయని,అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇదంతా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరుగుతోందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.ఆందోళన చేసిన వారిలో బిఆర్ఎస్ అసెంబ్లీ కన్వీనర్ లెండుగురి శ్యామ్ రావు,అసెంబ్లీ కో కన్వీనర్ కొండ రాంప్రసాద్,జిల్లా మహిళా కో కన్వీనర్ లలిత,కాగజ్నగర్ కాంగ్రెస్ యూత్ కన్వీనర్ ఎండి సల్మాన్ ఉన్నారు.సంఘటన స్థలం వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా సిఐ రమేష్, ఎస్ఐలు ప్రవీణ్, నరేష్, మదూకర్ బందోబస్తు నిర్వహించారు.

---

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

## ఐఎన్టియుసి శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**




కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐ ఎన్ టి యు సి నిరంతరం కృషి చేస్తుందని, ఎస్ఆర్పి 3 గనిలో శనివారం నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో భాగంగా, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు అన్నారు. ఎస్ఆర్పి 3 గని లో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన రిక్కల గోపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శులు వేణు, నరసింహారెడ్డి, ఫిట్ కమిటీని, గని మేనేజర్ల కి, జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో పరిచయం చేసినారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు కలవేణ శ్యామ్, గరిగే స్వామి, భీమ్ రవి, కారుకూరి మనోజ్, ఏరియా నాయకులు కిరణ్, సుధాకర్, ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

---

# చలికాలము..... చల్లని నీళ్ళే గతి..!

**బోథ్, డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**



బోథ్ మండలంలోని సాంఘిక సంక్షేమ, ఐటీడీఏ పరిధిలోని ప్రభుత్వ ఆశ్రమ వసతి గృహాల విద్యార్థులు ఇంత చలికి కూడ చల్లని నీళ్ల తోనే స్నానాలు చేస్తున్నారు.చాలా వరకు వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సోలార్ హీటర్లు పనిచేయకపోవడం లేదు. ఉదయం ట్యాంకుల వద్దనే విద్యార్థులు స్నానాలు చేస్తున్నారు. మరికొన్ని వసతి గృహాలలో సోలార్ హీటర్లు లేనేలేవు కొన్ని వసతి గృహాల్లో మాత్రం కాగబెట్టిన వేడి నీటితో విద్యార్థులు స్నానాలు చేస్తున్నారు. మండలంలో చలి విపరీతంగా ఉన్నాకూడా సమయానికి తరగతులకు హాజరుకావాలనే ఉద్దేశంతో ఉదయం గడ్డకట్టుకుపోయే చలిలో స్నానాలు చేస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పిల్లలకు వేడినీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## రాయితీపై
# దృవీకృత వరి విత్తనాల పంపిణీ

**మందమర్రి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా సబ్సిడీపై దృవీకృత వరి విత్తనాలను వ్యవసాయ శాఖ చెన్నూర్ ఏడిఏ బానోత్ ప్రసాద్ రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని అందుగులపేట, మందమర్రి, వెంకటాపూర్, తిమ్మాపూర్ రెవిన్యూ గ్రామాలకు చెందిన 28 మంది రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ 2024-25 సంవత్సరానికి యాసంగి పంట కాలానికి అనువైన వరి విత్తనాలను యాభై శాతం రాయితీపై అందుగులపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం రైతులకు పంపిణీ చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జెజీఎల్ 24423 (జగిత్యాల రైస్ 1) రకం దృవీకృత వరి విత్తనం 125 రోజుల పంట కాలాన్ని కలిగి ఉండి సుడిదోమ, ఉల్లికోడు వంటి రోగాలను తట్టుకుని పడి పోయే గుణం లేకుండా ఉంటుందని, ఎకరానికి సుమారు 30 క్వింటాలు దిగుబడినిస్తుందని తెలిపారు. ఆనంతరం వరి కొయ్యలను కాల్చితే భూసారం తగ్గడంతో పాటు పంట దిగుబడి గణనీయంగా తగ్గే



ప్రమాదం ఉందని, భూమిలో పంటకు ఉపయోగపడే క్రిమి కీటకాలు కూడ చనిపోయి పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందని, కోయ్యలను కల్చకుండా పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందని వరి కొయ్యకాళ్ల కాల్చడం వలన కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు ఏనుగు హనుమంత రెడ్డి, దుర్గం శ్రీను, ఆశిరెడ్డి, రాజేష్, శంకర్, తిరుపతి, జక్కుల ఆగయ్య, దక్షిణామూర్తి, అరుకటి రవి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**కుంటాల,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ముత్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలను పంపించాలని అన్నారు.అంతేకాకుండా ఇంటిదగ్గర హోంవర్క్ చేస్తున్నాడాలేదాఅనే విషయాన్ని గమనించాలని తెలిపారు.విద్యార్థులు ఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో ఉపాధ్యాయులు కనుగొని వారి విద్యాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రతన్ కుమార్,లక్ష్మణ్,సగ్గం గంగాధర్, మారుతి,లక్ష్మీ,సాహెబ్ రావు,ధర్మాజీ చందనే,చిన్నారెడ్డి,భూమన్న, జూనియర్ అసిస్టెంట్ ఆశ కిరణ్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అన్నదానంతో నిరుపేదల ఆకలిని తీర్చిన ఆంజనేయులు

**భైంసా రూరల్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో భైంసా చుట్టుపక్కల నివసిస్తున్న నిరుపేదలకు,ఇటుక బట్టిలలోని కార్మికులకు దాదాపు 110 మందికి ఫుడ్ బ్యాంక్ చైర్మన్ యం. ఆంజనేయులు అన్నదానం చేయడం జరిగింది.ఈ సదర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దయచేసి ఆహారాన్ని వృదా చేయకూడదని ఆహారం దొరకక ఎందరో నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ చనిపోవుచున్నారని అన్నారు. పుట్టిన రోజు, పెండ్లి రోజులకు వృదా ఖర్చు చేయకుండా నిరుపేదల, అభాగ్యుల ఆకలి తీర్చడం కోసం ఖర్చు చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని తెలిపారు.

### బెల్లంపల్లిలో మాదిగ హక్కుల దండోరా జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

**బెల్లంపల్లి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన మాదిగ హక్కుల దండోరా జిల్లా సమావేశానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్సు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా కమిటీ సూచన మేరకు, గతంలో బెల్లంపల్లి నియోజక వర్గ ఇన్చార్జిగా చేసిన సేవలను గుర్తించి ప్రసాద్‌ను జిల్లా కార్యదర్శిగా,నవీన్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా,శంకర్‌ను బెల్లంపల్లి పట్టణ (దివ్యంగుల)అధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ నియమించడం జరిగింది. మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల జిల్లా పరిధిలో మాదిగ హక్కుల దండోరా కమిటీలను నిర్మాణం చేసి జాతి ఐక్యత కోసం హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతు 1 ఆగస్టు 2024న భారత దేశ అత్యున్నత న్యాయస్థానం చంద్ర చూడ్ అధ్యక్షతన 7గురు ధర్మాసనం తీర్పు వెలువడిన వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి మొట్టమొదట అత్యున్నత న్యాయస్థానం తీర్పును మన రాష్ట్రంలోనే అమలుపరస్తామని నిండు అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వెంటనే అమలు చేయాలని మన రాష్ట్ర ముఖ్య మంత్రిని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుంది అని మాట్లాడారు. రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో ఎవరి వాటా వారికే దక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజం రాష్ట్ర కార్యదర్శి, రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రమేష్ పట్టణ అధ్యక్షుడు,శివాజీ పట్టణ అధ్యక్షుడు,సారయ్య పట్టణ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

### సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పలు మండలాల ప్రతినిధుల ఎంపిక

**భైంసా రూరల్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారము ఈరోజు నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులను ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి, నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ అధికారికంగా భామిని మహేందర్ ను బైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ గాను,బైంసా మండల జాయింట్ డైరెక్టర్ గా కోనేరు శ్రీకాంత్ ను, కుబీర్ మండల చైర్మన్‌గా బండోల్ల నాగార్జునను ఎంపిక చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

### పాఠశాలలో బాలల మంత్రి మండలి ఎన్నికలు

**భైంసా రూరల్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆవశ్యకతను ప్రత్యక్ష అవగాహన పరుచుటకు "బాలల మంత్రి మండలి ఎన్నికల"ను భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.ఓటు విలువ,దానిని ఎలా




సద్వినియోగం చేసుకోవాలి,తదితర అంశాలు విద్యార్థి దశ నుండే తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు.పాఠశాలలో సాధారణ ఎన్నికల విధానాన్ని తలపించే విధంగా నామ పత్రాలు దాఖలు, అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తూ బ్యాలెట్ పత్రాలు ముద్రణ,బ్యాలెట్ బాక్స్,ఓటర్ల జాబితా,పోల్ చీటీలు సిద్ధం చేసి ఎన్నికలు నిర్వహించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ ఎన్నికల్లో 112 ఓట్లకు గాను 94 ఓట్లు పోలైనవి బరిలో నిలిచిన ఏడుగురు విద్యార్థులకు వచ్చిన ఓట్లను బట్టి ప్రాధాన్యత క్రమంలో కేబినెట్ పదవులు కేటాయించారు. ప్రధానమంత్రిగా కె.విష్ణు ప్రియ, విద్యా శాఖ మంత్రిగా డి.రామేశ్వర్, పర్యావరణ శాఖ మంత్రిగా జె.శిరీష, ఆరోగ్య శాఖ మంత్రిగా ఎన్.పవన్,క్రీడల శాఖ మంత్రిగా బి.విష్ణు,సమాచార శాఖ మంత్రిగా ఎం.మహేశ్వరి,సాంస్కృతి శాఖ మంత్రిగా జె.సంధ్యారాణి.. నూతనంగా ఎన్నికైన బాలల మంత్రి మండలి సభ్యులచే ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్నికల సిబ్బందిగా ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్ లు వ్యవహరించారు.

### ఘనంగా వై ఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**కాసిపేట, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జగన్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి పెట్టారు. జగన్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అరవింద్, షారుఖ్, సల్మాన్ తదితర యువకులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అపర మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్ర వచనం గుర్తులతో 5 రంగవల్లులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో, వివిధ రకాల గణిత శాస్త్ర నమూనాలను విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఆనంతరం పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవంలో భాగంగా ఆహారం ద్వార సంక్రమించే వ్యాధులు ఎలా ప్రభావితం చేస్తాయి, మనం తినేది సురక్షితంగా ఉందని నిర్ధారించు ఆహార ప్రమాణాలు ఎంతగానో సహాయపడతాయని వివరిస్తూ, విద్యార్థులు విభిన్న రుచులతో పలు రకాల వంటలు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఆచార్య పాఠశాలలో ఘనంగా "వరల్డ్ మెడిటేషన్ డే"

**భైంసా రూరల్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో శనివారం "వరల్డ్ మెడిటేషన్ డే"కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు ధ్యానముద్రలో కొన్ని నిమిషాల పాటు కూర్చున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

### దేగాం పాఠశాలలో అభినందన సమావేశం

**భైంసా రూరల్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం ఉన్నత పాఠశాలలో సీఎం కప్ బాలికల విభాగంలో భైంసా మండలం తరపున దేగాం పాఠశాల బాలికలు ఫైనల్లో తానూర్ మండలం బాలికలను ఓడించి కప్పు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేగాంనందు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కప్పును ఆవిష్కరించి, విద్యార్థినీలకు బంగారు పతకాలను ఉపాధ్యాయులు అందించి అభినందించారు.ఈ సమావేశంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.విద్యార్థులు ఆటలతో పాటు, చదువులో కూడా రాణించి భవిష్యత్తులో క్రీడా కోటలో మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితాలలో స్థిరపడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజీమ్, రాములు,భూమేష్, బాజరెడ్డి,ధర్మయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**భైంసా టౌన్,డిసెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భీమారావు మాట్లాడుతూ నేడు మనిషి అనేక ఒత్తిళ్లకు గురై అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి ఒత్తిడిని కేవలం ధ్యానం ద్వారా మాత్రమే తగ్గించవచ్చునని అన్నారు. అంతేకాకుండా ధ్యానం ద్వారా విద్యార్థులకు ఏకాగ్రత మరియు చదువుపై శ్రద్ధ కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే.రఘునాథ్,డాక్టర్ యు.రవికుమార్,డాక్టర్ పి.జి రెడ్డి,గుంత సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆరె రాజు, డాక్టర్ సంతోష్ కుమార్, సురేందర్, రాజు, రామ్మోహన్, రాజయ్య, డాక్టర్ కల్పన, డాక్టర్‌వహీదా,శ్రావన్య,దివ్య,శివాని,వనజ,డాక్టర్ సంజీవ్,అంబదాస్, రాజకుమార్,ప్రవీణ్ లాల్,డాక్టర్ ఓం ప్రకాష్,అరిషియా,జాస్ర,బాబా, విద్యార్థులు పాల్గొన్నారు.

